క్లుప్తంగా

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

నిడదవోలు: నిడదవోలు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తామని కమిషనర్ కేటీ పద్మావతి శుక్రవారం తెలిపారు. వివిధ శాఖల అధికారులు, కౌన్సిల్ సభ్యులు హాజరు కావాలని ఆమె కోరారు.

నేడు విజ్జేశ్వరంలో ప్రత్యేక వైద్యశిబిరం

నిడదవోలు రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని విజ్జేశ్వరం గ్రామంలో శనివారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ పి.శామ్యూల్ శుక్రవారం తెలిపారు. మార్కొండపాడు పీహెచ్‌సీ వైద్యాధికారి పి.రవికుమార్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వేలో ఆనారోగ్య సమస్యలతో గుర్తించిన వారికి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు.

నాయీ బ్రాహ్మణులు ఐక్యంగా మెలగాలి



గణపతి నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న నాయీ బ్రాహ్మణ రాష్ట్ర సంఘం అధ్యక్షుడు సుందరపల్లి గోపాలకృష్ణ

కొవ్వూరు: రాష్ట్రంలో నాయీ బ్రాహ్మణుల అభివృద్ధికి ఐక్యంగా కలిసి మెలసి పని చేయాలని దున్నంతో నాయీ బ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు సుందరపల్లి గోపాలకృష్ణ కోరారు. వేములూరులో శుక్రవారం నిర్వహిస్తున్న విజయ గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగింపు వేడుకల్లో భాగంగా నిర్వహించిన అన్నసమారాధనలో ఆయన పాల్గొన్నారు.రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంఘం నాయకుడు మేడూరి వీర్రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నెటి సత్యనారాయణమూర్తి, రాష్ట్ర సమాఖ్య కోశాధికారి మల్లి మొగ్గల శ్రీనివాసరావు, పావులూరి దుర్గారావు, వర్మిపల్లి ప్రసాద్, కొవ్వూరు నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చింతలపూడి ప్రసాద్, పట్నాల శ్రీనివాస్, పొన్నాడ సూరిబాబు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు అనిల్

నిడదవోలు రూరల్: రాష్ట్ర స్థాయి అండర్–14 వాలీబాల్ పోటీలకు మండలంలోని పురుషోత్తపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి బి.అనిల్ ఎంపికైనట్లు ఆ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎస్.వి రామారావు శుక్రవారం తెలిపారు. స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలోని పెదతాడేపల్లి భారతీ విద్యాభవన్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి అనిల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన చెప్పారు. అనిల్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

నిడదవోలు: పట్టణంలోని లింగంపల్లి మున్సిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు సెంట్రల్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు బొల్లా శ్రీనివాస్ గౌడ్, కబ్బ దుర్గారావు, బూరుగుపల్లి సత్యనారాయణ, మాచర్ల మధుసూదన రావు, చైత్ర రాజా పాల్గొన్నారు.

నిడదవోలులో ఉచిత బ్లడ్ గ్రూపు పరీక్షల శిబిరం

నిడదవోలు: భగత్ సింగ్ 116వ జయంతిని పురస్కరించుకొని డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో కిరణ్ హాస్పిటల్ సౌజన్యంతో పట్టణంలో శుక్రవారం ఉచిత బ్లడ్ గ్రూపు పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మేరీ సుజాత భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి శిబిరాన్ని ప్రారంభించారు. డీవైఎఫ్ఐ జిల్లా నాయకుడు గారపాటి ప్రసన్న కృష్ణ, కిరణ్ హాస్పిటల్ అధినేత పాలా కిరణ్, ప్రసాద్, పాను, ఎ.ఫణికుమార్, విక్రమ్‌జైన్, ఎం.వికిత్, ఉజ్జన శివకుమార్, అవినాష్ జైన్, గుడివాడ వంశీ కృష్ణ, పి. భను ప్రకాష్, గెద్దం శివ, విద్యార్థులు పాల్గొన్నారు.

వాహన రథ సారథులకు అండగా జగన్

- ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు
- లబ్ధిదారులకు వైఎస్సార్ వాహనమిత్ర నమూనా చెక్ అందజేత



నిడదవోలులో ఆటో డ్రైవర్లకు నమూనా చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు



పెరవలి మండలం కానూరులో జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం

నిడదవోలు: వాహన డ్రైవర్ల సంక్షేమానికి పాటు పడుతున్న ముఖ్యమంత్రి మన రాష్ట్రంలో తప్ప దేశంలో ఎక్కడా లేరని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. వైఎస్సార్ వాహనమిత్ర పథకం కింద ఐదో ఏడాది లబ్ధిదారులకు నమూనా చెక్కును ఆయన అందజేశారు. స్థానిక సెయింట్ ఆంబ్రోస్ హైస్కూల్ మైదానంలో శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు మాట్లాడారు. ఆటో, ట్యాక్సీ, క్యాబ్ డ్రైవర్ల వాహనాల ఫిట్‌నెస్, బీమా, మరమ్మతులు వంటి అవసరాల కోసం ఏటా రాష్ట్ర ప్రభుత్వం వాహనమిత్ర పథకం ద్వారా రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. ఈ విడదగా నియోజకవర్గంలో ఐదో విడతగా 1,511 మంది వైఎస్సార్ వాహన మిత్ర లబ్ధిదారులకు రూ.1.51 కోట్ల నగదును లబ్ధిదారుల ఖాతాలకు ప్రభుత్వం జమ చేసిందన్నారు.

పట్టణంలో భారీ ర్యాలీ

ఏటా రూ.10 వేల చొప్పున గత ఐదేళ్లుగా తమ బ్యాంకు ఖాతాలకు జమ చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞత తెలుపుతూ పట్టణంలో శుక్రవారం వైఎస్సార్ వాహనమిత్ర లబ్ధిదారులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆటోలు, ట్యాక్సీ, క్యాబ్ నిర్వాహకులు ప్రదర్శనలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు కూడా ఆటో డ్రైవర్ల బొక్కా ధరించి స్వయంగా ఆటో నడిపి ఈ ర్యాలీని ప్రారంభించారు. గాంధీనగర్, రాయిపేట, రైల్వేస్టేషన్, బస్టాండ్, గాంధీబొమ్మ, గణేష్‌చౌక్, గణపతి సెంటర్ల మీదుగా ర్యాలీ సాగింది. కార్యక్రమంలో నిడదవోలు మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ చైర్‌పర్సన్ యలగాడ బాలరాజు, ఆటో యూనియన్ నాయకులు అప్పర్ జానీ, పోతుల సత్యనారాయణ, జ్యోతుల బాబ్జీ, కౌన్సిలర్లు కొత్తపల్లి సుప్రియ, పువ్వల రతీదేవి, బిర్రె పార్వతి, ఎండీ షకీలాబేగం, ఐష్మాదున్నీసా బేగం, వైఎస్సార్ సీపీ పట్టణ శాఖ అధ్యక్షుడు ముంగండి కృపానందం, జిల్లా కార్యదర్శి పట్టిపాటి ఫణీంద్ర, కార్యదర్శి గాజుల రంగారావు, నియోజకవర్గంలో ఆయా ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

వాహన మిత్రతో 408 మందికి లబ్ధి

పెరవలి: క్రమం తప్పకుండా ఐదేళ్లుగా ఆర్థిక సాయం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి డ్రైవర్లు కృతజ్ఞతలు తెలిపారు. వాహన మిత్ర ఐదో విడత కింద ఆటో, ట్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లకు రూ.10 వేల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసింది. ఈ క్రమంలో మండలంలోని కానూరు గ్రామంలో డ్రైవర్లు తమ అభిమాన నాయకుడు జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు ‘జై జగన్’ అంటూ నినాదాలు చేశారు. పెరవలి మండలంలో వాహనమిత్ర పథకం ద్వారా 408 మంది లబ్ధిదారులకు రూ.48 లక్షలు జమ అయ్యాయి. కార్యక్రమంలో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమ్మిశెట్టి రామాంజలి, వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు కొమ్మిశెట్టి రాము, పలు పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

అర్హత ఉంటే సంక్షేమం ఇంటికే

- నిడదవోలు ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- మల్లేశ్వరంలో గడప గడపకూ..



మల్లేశ్వరం గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

పెరవలి: అర్హత ఉంటే తమ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే నడుచుకుంటూ వస్తాయని నిడదవోలు ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు అన్నారు. మండలంలోని మల్లేశ్వరం గ్రామంలో శుక్రవారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పరిష్కారానికి వెంట ఉన్న అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలు, పార్టీలు, వర్గాలకు అతీతంగా ఈ ప్రభుత్వంలో అందరికీ అర్హత ఉంటే సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఈ గ్రామంలో లబ్ధి పొందని ఇల్లే లేదన్నారు. ప్రతి ఇంటికీ రూ.50 వేల నుంచి రూ. 5 లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు. గత ప్రభుత్వాలు మాటలు చెబితే ఈ ప్రభుత్వం చెప్పిన మాటలను నిలబెట్టుకుంటోందన్నారు. గత ప్రభుత్వాల్లో ఏ పని కావాలని వచ్చినా లంచం లేనిదే పని జరిగేది కాదని ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు అన్నారు. కానీ నేడు సచివాలయ వ్యవస్థ ద్వారా నేరుగా వలంటీర్లే మీ ఇంటికే వచ్చి పథకాలు అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు వీరమల్లు సత్యనారాయణ, సర్పంచ్ బొలిశెట్టి రత్నమాల, బొలిశెట్టి పట్టాభి, సొసైటీ అధ్యక్షుడు బొలిశెట్టి బ్రహ్మానందం, వివిధ శాఖల అధికారులు, వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గోపాలపురం స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ



గోపాలపురం స్టేషన్ వద్ద జిల్లా ఎస్పీ జగదీష్, డీఎస్పీ వర్మ తదితరులు

గోపాలపురం: జిల్లా ఎస్పీ పి. జగదీష్ శుక్రవారం గోపాలపురం పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన ఈ స్టేషన్ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నేరాల సంఖ్యను నియంత్రించాలని ఇక్కడి పోలీస్ సిబ్బందికి సూచించారు. ఈయన వెంట కొవ్వూరు డీఎస్పీ వీవీఎస్ వర్మ, దేవరపల్లి సీఐ ఆనసూరి శ్రీనివాసరావు, ఎస్సై కర్రి సతీష్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

సొంత భవన నిర్మాణానికి కృషి చేస్తా

తాళ్లపూడి: తాళ్లపూడి పోలీస్ స్టేషన్‌కు సొంత భవనం నిర్మాణానికి కృషి చేస్తానని జిల్లా ఎస్పీ జగదీష్ హామీ ఇచ్చారు. తాళ్లపూడి పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఈ స్టేషన్ సిబ్బంది వివరాలు గురించి ఆరా తీశారు. అలాగే తాళ్లపూడి పోలీస్ స్టేషన్‌కు స్థలం ఉన్నప్పటికీ శాశ్వత భవనం లేదన్న విషయాన్ని స్థానిక మీడియా ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లింది. దీనిపై ఆయన స్పందిస్తూ సొంత భవనం నిర్మాణం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఎస్పీ వెంట కొవ్వూరు డీఎస్పీ వర్మ, ఎస్సై కె. వెంకట రమణ ఉన్నారు.

దేవరపల్లి స్టేషన్ సందర్శన

దేవరపల్లి: దేవరపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ జగదీష్ శుక్రవారం రాత్రి సందర్శించారు. స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, ప్రస్తుత పరిస్థితిలో ఎదుర్కొంటున్న సమస్యలపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి డీఎస్పీ వర్మ, సీఐ శ్రీనివాసరావు, ఎస్సై శ్రీహరిరావుకు సూచించారు. గుండుగొలను–కొవ్వూరు హైవేపై ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల స్థలాన్ని పరిశీలించి ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సూచనలు చేశారు.

దేవరపల్లి సొసైటీ లాభం రూ.15.34 లక్షలు



దేవరపల్లి సొసైటీ మహాజన సభలో మాట్లాడుతున్న చైర్మన్ కవల శ్రీనివాస్

దేవరపల్లి: దేవరపల్లి సొసైటీకి 2022–23 సంవత్సరంలో రూ.15.40 లక్షల లాభం వచ్చినట్టు చైర్మన్ కవల శ్రీనివాస్ తెలిపారు. ఆ సొసైటీ మహాజన సభ ఆయన అధ్యక్షతన శుక్రవారం సొసైటీ కార్యాలయం వద్ద జరిగింది. శ్రీనివాస్ మాట్లాడుతూ సొసైటీ లాభం నుంచి సభ్యులకు 11 శాతం డివిడెండ్ ఇస్తున్నట్టు ప్రకటించారు. రైతుల నుంచి రూ.15.71 కోట్లు వసూలు కావలసి ఉండగా, డీసీసీబీకి రూ.10.71 కోట్లు చెల్లించవలసి ఉందని వివరించారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, ప్రజలకు మినరల్ వాటర్ సరఫరా చేస్తున్నట్టు చెప్పారు. వాయిదా మీరిన అప్పులను సకాలంలో చెల్లించాలని ఆయన రైతులను కోరారు. ముందుగా వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ స్వామినాథన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రభుత్వాన్ని కోరుతూ మహాజన సభ పలు తీర్మానాలు చేసింది. డి. సొసైటీ డైరెక్టర్లు మంచిలి కుత్తురం, బాలం గంగాధర్, మాజీ అధ్యక్షుడు కరుటూరి శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు.

ఉత్పత్తిదారుల సంఘం ద్వారా రెట్టింపు ఆదాయం

దేవరపల్లి: రైతు ఉత్పత్తిదారుల సంఘం ద్వారా పంటలకు రెట్టింపు ఆదాయాన్ని చేకూర్చేందుకు తాళ్లాంభరామ్ రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు పాతూరు కృష్ణారెడ్డి అన్నారు. ఆ సంఘం ద్వితీయ వార్షికోత్సవ సమావేశం అధ్యక్షుడు కృష్ణారెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ తాళ్లాంభరామ్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసి రైతుల పంటలను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి సంఘం ద్వారా మార్కెటింగ్ చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. సంఘంలో 300 మంది రైతులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ఆగ్రోస్ పోరస్ కెమికల్ ప్రైవేటు లిమిటెడ్ చైర్మన్ మురళీ, నాఫెడ్ సీఈఓ పులగం సందీప్ రెడ్డి, ప్రాజెక్ట్ మేనేజరు సుబ్బారావు, డైరెక్టర్లు పి. వెంకటకృష్ణారెడ్డి, అడంట శ్రీనివాస్, అక్కిన లక్ష్మీనారాయణ రైతులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో అవగాహనతోనే విద్యకు పరిపూర్ణత

నల్లజర్ల: తరగతి గదిలో నేర్చుకున్న దానికి క్షేత్ర స్థాయి అవగాహన కూడా తోడైతేనే ఆ విద్యకు పరిపూర్ణత లభిస్తుందని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ టి.జానకిరామ్ అన్నారు. ఈ విశ్వవిద్యాలయం లోని వివిధ కళాశాల విద్యార్థులు వంద రోజుల పాటు గ్రామీణ ఉద్యాన పని అనుభవ కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాలను ఎంపిక చేసుకొని రైతులతో మమేకమవుతున్నారు. ఈ తరహా విద్యార్థులు శుక్రవారం తెలికిచెర్ల గ్రామంలో రైతు సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఉప కులపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు రూపొందించిన నమూనాలను పరిశీలించి వారి పని అనుభవాన్ని అడిగి తెలుసుకున్నారు.నూతన సాంకేతిక పద్ధతులను రైతులకు వివరిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. నడస్నలో శ్రీ. ఈ. కరుణశ్రీ, ఉద్యాన విస్తరణ సంచాలకులు ఎం.మాధవి, అసోసియేట్ డీన్ ఎ.దేవి వరప్రసాదరెడ్డి, ఎం.రాఘవేంద్రరెడ్డి, కె.వెంకట సతీష్, లక్ష్మీప్రసన్న,నల్లజర్ల ఉద్యాన అధికారి బబిత, రైతులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరందిస్తాం

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- తిమ్మరాజుపాలెంలో జల్ జీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన



తిమ్మరాజుపాలెంలో జల్ జీవన్ మిషన్ పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

నిడదవోలు రూరల్: ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా నియోజకవర్గంలో రూ.78.19 కోట్ల వ్యయంతో పనులు చేపట్టామని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా మండలంలోని తిమ్మరాజుపాలెంలో రూ.58.70 లక్షల వ్యయంతో నిర్మించే ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ నిర్మాణం, తాగునీటి కుళాయిలు, పైపులైన్ ఏర్పాటు పనులకు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు శుక్రవారం శంకుస్థాపన చేసి శిలా ఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ పేద గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన సీఎం జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. తిమ్మరాజుపాలెంలో నాలుగున్నరేళ్లలో రూ.25 కోట్ల వరకు అభివృద్ధి, డ్రైన్ వంటి ప్రధాన సమస్యలను పరిష్కరించుకున్నాం. అనంతరం స్థానిక మహిళా సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను సూచించారు. ముఖ్యమంత్రి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటింటికీ సర్వే నిర్వహించి వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారికి మెరుగైన వైద్యసేవలు అందించేందుకు స్పెషలిస్ట్ వైద్యులతో ఏర్పాటు చేస్తున్న మెగా వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తిరుమల్ల భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు ఆయినీడి పల్లారావు, సర్పంచ్ ముప్పిడి రంగారావు, ఎంపీటీసీ సభ్యుడు వదాల రంగారావు, సొసైటీ అధ్యక్షుడు యర్ర రామారావు, ఉప సర్పంచ్ శ్రీ శ్రీనివాస్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పదాల శ్రీను, నాయకులు ఆయినీడి వెంకటకృష్ణ, కారింకి బాలి, చిరిని ప్రసాద్, ఎంపీడీఓ పి.శామ్యూల్, పీహెచ్‌సీ వైద్యాధికారి సుధీర్‌కుమార్, కార్యదర్శి కేవీ సుబ్బన్న, జేసీఎస్ మండల కన్వీనర్ వెలగన పోలయ్య, ఎంపీడీఓ పి.శామ్యూల్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ టి. శ్రీనివాస్‌బాబు, ఏఇ కె.శ్రీనివాస్, స్థానిక నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విలేజ్ క్లినిక్‌లను సద్వినియోగం చేసుకోవాలి

పట్టణంలో ఏర్పాటు చేస్తున్న వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లతో ప్రభుత్వం ప్రజలకు ఆరోగ్య భరోసా కల్పించిందని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మండలంలోని తిమ్మరాజుపాలెంలో రూ.25 లక్షలతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ విలేజ్ క్లినిక్ భవనాన్ని ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటింటికీ సర్వే నిర్వహించి... పాల్గొన్నారు.

నల్లజర్లలో నా భూమి–నా మట్టి



తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం హైస్కూల్ వద్ద విద్యార్థుల ర్యాలీ

నల్లజర్ల: మండలంలో శుక్రవారం నా భూమి–నా మట్టి అమృత కలశయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా అన్ని పాఠశాలలు, కళాశాలల నుంచి సేకరించిన మట్టిని మండల విద్యా వనరుల కేంద్రానికి తీసుకు వచ్చారు. వాటిన్నింటినీ మట్టిని ఒక పెద్ద కలశంలో ఉంచి కలశ యాత్ర నిర్వహించారు. అనంతరం ఆ పెద్ద కలశాన్ని జిల్లా కేంద్రం రాజమహేంద్రవరానికి పంపారు. ఎంఈఓ సత్యనారాయణ ఆధ్వర్యంలో సాగిన ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాల్గొన్నారు.

వేగేశ్వరపురంలో..

తాళ్లపూడి: నా మట్టి– నా దేశం కార్యక్రమాన్ని శుక్రవారం మండలంలోని వేగేశ్వరపురం కేవీఎస్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో నిర్వహించారు. ఆ పంచాయతీ సర్పంచ్ కొమ్మిరెడ్డి వరసురామారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో సేకరించిన మట్టిని, జాతీయ నాయకుల చిత్ర పటాలతో విద్యార్థులు గ్రామంలో ర్యాలీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బాలమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

గోపాలపురం: అమర వీరుల త్యాగాలను గుర్తుచేసుకోవాలని స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కళాకార్ ఉమాదేవి అన్నారు. నామట్టి–నాదేశం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యార్థులు దేశ నాయకుల చిత్ర పటాలతో గోపాలపురంలో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ ఆర్. శ్రీదేవి, ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని పెద్దాపురం ఎంపీ యూపీ పాఠశాల విద్యార్థులు కూడా నామట్టి నాదేశం ర్యాలీ నిర్వహించారు. హెచ్‌ఎం కాకి పోతయ్య, ఉపాధ్యాయులు జగతా శ్రీనివాస్, ఎస్ రాజశేఖర్, సీఆర్పీ కొయ్య నాగరాజు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కొవ్వూరు: నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న ఆరు అంగన్‌వాడీ ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని సీడీపీఓ డి.మమ్మ శుక్రవారం తెలిపారు. దొమ్మేరు–2, కుమారదేవం –1, కాపవరం–2, కొవ్వూరు పట్టణంలో శంకరమఠం (ఆరో వార్డు), పెద్దేవం, దారవరం–2 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయా పోస్టులకు భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసినట్టు వివరించారు. పూర్తి చేసిన దరఖాస్తులను వచ్చే నెల నాలుగో తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా తమ కార్యాలయంలో అందజేయాలని కోరారు. దరఖాస్తు చేసుకునేందుకు స్థానికురాలైన 21– 35 సంవత్సరాల మధ్య వయసు వివాహిత మహిళలు మాత్రమే అర్హులని అన్నారు. కనీసం పదో తరగతి పాసై ఉండాలన్నారు. అదనపు విద్యార్హతలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఐసీడీఎస్ పెరవలి ప్రాజెక్టు పరిధిలో..

పెరవలి: ఐసీడీఎస్ పెరవలి ప్రాజెక్టు పరిధిలోని నిడదవోలు, ఉండ్రాజవరం, పెరవలి మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి అక్టోబర్ నాలుగో తేదీ లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సీడీపీఓ డి.శ్రీలక్ష్మి శుక్రవారం తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులు పెరవలి మండలం అన్నవరప్పాడు–(ఓసీ), ఉండ్రాజవరం మండలం తాడిపర్రు (బీసీ) కేటగిరీ అభ్యర్థులకు కేటాయించామన్నారు. అలాగే అంగన్‌వాడీ సహాయకుల్య పోస్టులు నిడదవోలు మండలంలోని సమిశ్రగూడెం–1, 2,7, జీడిగుంట–1, సెట్టిపేట–2, పెండ్యాల–2, ఉండ్రాజవరం మండలంలోని వేలివెన్ను–7, ఉండ్రాజవరం–11, మోర్త–5, తాటిపర్రు–3, పెరవలి మండలంలోని ఖండవల్లి–6 లలో ఖాళీగా ఉన్నాయన్నారు.

సక్రమంగా పౌష్టికాహారం తీసుకోవాలి

చాగల్లు: ప్రతి ఒక్కరూ పౌష్టికాహారాన్ని సక్రమంగా తీసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య సూచించారు. పోషణ మహా కార్యక్రమంలో భాగంగా మండలంలోని మార్కొండపాడు ఐసీడీఎస్ సెక్టార్ పరిధిలో బాలింతలకు గర్భిణులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. పోషకాలు కలిగిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో బ్రాహ్మణగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి పీఆర్ఎల్ దేవి, ఎంపీహెచ్ఈఓ సీహెచ్ శ్రీనివాసరావు, అంగన్‌వాడీ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వామ్మో .. జ్వరాలు



నల్లజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జ్వర పీడితులు

నల్లజర్ల: వాతావరణ మార్పుల ప్రభావం వల్ల కొద్ది రోజులుగా జ్వరాలు ప్రబలుతున్నాయి. వైరల్ జ్వరాలతో పాటు మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు ఎక్కువగా వస్తున్నట్టు నల్లజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టరు తెల్లం గంగాభవాని తెలిపారు. నిత్యం 40 నుంచి 50 మంది వరకూ జ్వరాలతో బాధపడుతూ రోగులు చికిత్స కోసం వస్తున్నట్టు చెప్పారు. మండలంలోని పోతవరం పీహెచ్‌సీ పరిధిలోనూ ఇదే పరిస్థితి నెలకొని ఉంది. వైరల్ జ్వరాలే ఎక్కువగా వస్తున్నాయని చెబుతున్నారు. ముందుగా మెడికల్ షాపులు, ఆ తర్వాత ఆర్ఎంపీల వద్ద చికిత్స అనంతరం జ్వర పీడితులు మెరుగైన చికిత్స కోసం పీహెచ్‌సీలకు వస్తున్నారు. వచ్చిన వారందరికీ పరీక్షలు నిర్వహించి, జ్వరాలను నిర్ధారణ అయ్యాక, తగిన మందులు ఇస్తున్నట్టు వైద్యులు చెబుతున్నారు. అయితే సకాలంలో సరైన వైద్యం చేయించుకోని వారు మాత్రం తీవ్ర అనారోగ్యాలకు గురువుతున్నారు.

విలేజ్ హెల్త్ క్లినిక్‌లే పెద్ద దిక్కు

పలుచు గ్రామాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్‌లే ప్రజలకు పెద్దదిక్కుగా కనిపిస్తున్నాయి. ఏఎన్ఎంలు ప్రస్తుతం ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. ఎవరికైనా జ్వరాలు ఉంటే వెంటనే విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు తీసుకొచ్చి వైద్యం చేస్తున్నారు. అక్కడున్న సీహెచ్ఓలు రోగులకు అవసరమైన పరీక్షలు చేసి మందులు అందజేస్తున్నారు. వారి పరిధిలో లేని వ్యాధులకు పీహెచ్‌సీ, జిల్లా కేంద్ర ఆసుపత్రుల డాక్టర్లతో వీడియో కాల్ చేసి మాట్లాడిస్తున్నారు.

ఘనంగా వినాయకుడి ఊరేగింపు

ఉండ్రాజవరం: మండలంలోని తాడిపర్రు గ్రామంలో గౌడ సేవా సంఘం ఆధ్వర్యంలో వినాయకుడి ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఆలంకరించిన వాహనంలో వినాయకుడిని గ్రామంలో ఊరేగించగా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. తీన్మార్, సన్నాయి మేళాలు, శూలాలు ధరించిన భక్తులు, వివిధ వేషధారణలతో గ్రామోత్సవం సాగింది. అనంతరం భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం



ఉండ్రాజవరంలోని శ్రీబాల త్రిపుర సుందరీదేవి

ఉండ్రాజవరం: భాద్రపద పౌర్ణమిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక శ్రీబాల త్రిపుర సుందరి సమేత గోకర్ణేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి సహస్ర నామ కుంకుమ పూజలు చేశారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.